క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి



సీఎంకు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే

వైరా: వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. గురువారం హైదరాబాద్‌లో సీఎంను కలిసి.. నియోజకవర్గంలోని మారుమూల పల్లెల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కారేపల్లి మండలానికి సింగరేణి నిధులు ఇప్పించాలని విన్నవించారు. మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌నాయక్, సభ్యులు డాక్టర్ వెంకటేష్, యోహన్, రమేష్ రాథోడ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాయినాధుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురువారం సాయిధుడికి అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. బాబా విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు చేసి, కర్పూర హారతులిచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు భజనలు చేస్తూ శ్రీసాయి గీతాలను ఆలపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని ఆలయంలో భక్తులకు పలువురు దాతలు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో..

సత్తుపల్లి(సత్తుపల్లిరూరల్): పట్టణంలోని శ్రీవిజయసాయి మందిరంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం గౌరిగూడెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి రవీందర్‌రెడ్డి, విజయ నిశాంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన పాలట్ల దోర్నాల వెంకటేశ్వరరెడ్డి, స్వరూపరాణి, సాయి శ్వేత, సాయి స్వాత్వికలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మందపాటి శారద, చిలుకూరి కృష్ణారెడ్డి, దీప్తి, వీరిశెట్టి సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాభిషేకం, అన్నదానం

తల్లాడ: తల్లాడలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గురువారం అన్నాభిషేకం నిర్వహించారు. ముందుగా స్వామికి పంచామృతాలు, నవరసాలతో అభిషేకం చేసిన అనంతరం అన్నాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం శివాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమంలో తల్లాడ పరిసర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

కారేపల్లి: కారేపల్లి బీసీకాలనీలోని నిరుపేద మహిళలకు స్థానిక జామే మసీద్ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ.. పేదలకు చిన్న సహాయమైనా చేయాలనే తపతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఖలీలుల్లాఖాన్, సద్దాంహుస్సేన్, షేక్ ఫిరోజ్‌ఖాన్, అబ్దుల్లా వాహెబ్, మేస్త్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీడీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లికి చెందిన బీడీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న వరుణ్‌శేఖర్‌కు కళాశాల ఫీజుల నిమిత్తం గురువారం వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో రూ. 6,000 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, గ్రేట్ విజన్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్, కోర్డినేటర్ ఉంగ్రూ శ్యాంబాబు, కార్యదర్శి జాలా పుల్లారావు, కోశాధికారి వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

సింహ గర్జనను జయప్రదం చేయండి

సత్తుపల్లి(కల్లూరు): డిసెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కల్లూరు మండల మాల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి అంబేడ్కర్‌నగర్‌లో ఆయన విగ్రహం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత, ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, ప్రసాద్, కృష్ణయ్య, సురేష్, ముత్తయ్య, కాంతారావు, కృష్ణ, బాలరాజు, ప్రభాకర్‌రావు, చంటి తదితరులు పాల్గొన్నారు.



వల్లబి రోడ్డులో వేచి చూస్తున్న ప్రయాణికులు

నడి రోడ్డే దిక్కు!

- బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు
- నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం
- పట్టించుకోని పాలకులు

ముదిగొండ: ప్రయాణానికై బస్సుకోసం ఎదురు చూడడం సహజం, బస్‌స్టాప్‌కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ముదిగొడ మండలంలో కనిపిస్తోంది. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం నలుమూలల నుంచి పలు పల్లెటూర్లకు నిత్యం ప్రజా రవాణా జరగాల్సిందే. ప్రజా రవాణాకు అనుకూలమైన సౌకర్యాల కల్పన లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పలు వాహనాలు అందుబాటులో ఉన్నా.. నిలువ నీడ లేకుండా పోతుంది. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి మండల కేంద్రంలో బస్ ఎక్కాలన్నా, ఆటో ఎక్కాలన్నా, ఎండలో, రోడ్డుపై నిల్చోవాల్సింది.

మండలంలోని వివరాలిలా..

ముదిగొండ మండలంలోని 25గ్రామ పంచాయతీలున్నాయి. వాటిలో 33 గ్రామాల్లో 53వేల మంది జనాభా ఉన్నారు. మండల కేంద్రాలకు, జిల్లా, పట్టణాలకు, వివిధ ప్రాంతాలకు, సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్ షెల్టర్లు ఉన్న చోట సేద దీరుతారు. అవే లేకపోతే రోడ్లపై బస్‌లు, ఆటోల కోసం వేచి చూడాల్సి వస్తుంది.

శిథిలావస్థకు చేరుకున్న షెల్టర్లు..

కొన్ని చోట్ల బస్ షెల్టర్లు ఉన్నా, ఉపయోగంలో లేకుండా ఉన్నాయి. మరికొన్ని చోట్ల శిథిలావస్థలో ఉన్నాయి. ఉన్న చోట మరమ్మతులు చేపట్టాలి. కాగా ముదిగొండ–గోకినేపల్లి, వల్లబి, మాదాపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లోని బస్‌సెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..

మండల కేంద్రమైన ముదిగొండ, వల్లబి, చిరుమర్రి, మేడేపల్లి, కమలాపురం, గోకినేపల్లి, పెద్దమండవ ప్రధానంగా బస్సులు ఆగుతాయి. ఆ ప్రదేశాల్లో ప్రయాణికులకోసం షెల్టర్లు లేకపోవడంతో వారు ఇక్కట్లకు గురౌవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులు, విద్యార్థులు, మహిళలు రోడ్లపై పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిలువ నీడ కోసం బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ముదిగొండలో బస్‌షెల్టర్ లేక రోడ్లపై ఉన్న ప్రయాణికులు

ఇబ్బందిగా ఉంది..



ముదిగొండలో ఉన్న ప్రతి ఒక్కరూ వివిధ పనుల నిమిత్తం ప్రయాణించక తప్పదు. కానీ ఈ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు, బస్సు షెల్టర్లు లేవు. ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎటైన ప్రయాణం చేద్దామంటే నిలబడటానికి నీడకూడా లేదు. కనీసం ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– మందరపు వెంకన్న, ప్రయాణికుడు, ముదిగొండ

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి



ముదిగొండ: మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మధిర ఏడీఏ విజయ్‌చంద్ర గురువారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. రైతులతో సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, మేడేపల్లి సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది బిక్షం పాల్గొన్నారు.

దుద్దెపూడి, భీమవరం కేంద్రాల్లో..

వేంసూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. దుద్దెపూడి, భీమవరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన ఆయా గ్రామాల్లో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రాల్లో గన్నీ సంచులు, రైతుల పేర్లు, ట్రాక్‌షీట్లు అన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు. ఇటీవల ఐకేపీ కేంద్రం నుంచి ధాన్యాన్ని లారీలో తరలిస్తున్న రైతుల సమాచారం మేరకు తహసీల్దార్ 50 బస్తాలను సీజ్ చేశారని తెలిపారు. దీనిపై జేసీ ఆదేశాల మేరకు రావడం జరిగిందని విచారణ రిపోర్టును ఆయనకు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వెంకటపురంలో ఏర్పాటు చేసిన సొసైటీ కొనుగోలు కేంద్రానికి ఆంధ్రా నుంచి ధాన్యం తీసుకొచ్చారనే రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని, ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటమని సీఈఓను హెచ్చారించారు. ఆర్డీఓ వెంట సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ, తహసీల్దార్ ఎంఏ రాజు, ఆర్ఐ శ్రీను, ఎస్ఐ వీర ప్రసాద్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సింధూర్, మాజీ ఎంపీటీసీ ముక్కర లక్ష్మారెడ్డి, తదితరులున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మాట్లాడుతున్న ఏటీడీఓ జహీరుద్దీన్

ఏన్కూరు: హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఏటీడీఓ జహీరుద్దీన్ కోరారు. గురువారం మండలంలోని మూలపోచారం ఆశ్రమ పాఠశాలలో గురువారం వసతి గృహ సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్స్, వంట సిబ్బంది, మరియు నాలుగో తరగతి ఉద్యోగుకుల వర్క్‌షాపు నిర్వహించారు. హాస్టల్స్ నిర్వహణ, మరియు నూతన పద్ధతిలో నాణ్యమైన రుచికరమైన వంటలు తయారు చేయుట, పరిసరాల పరిశుభ్రత పాటించుట కోరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రాములు, హెచ్‌ఎం నాగరాజు, రమేష్, వెంకటరమణ, ధర్మశ్రీనివాస్, యన్ శ్రీనివాసరావు, వసంత, అపర్ణ, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ వైద్యాధికారి రాములు గురువారం పరిశీలించారు. వంట వండుతున్న పాత్రలు, బియ్యం కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కూరకుల సైదయ్య, సీహెచ్‌ఓ శివరావు, దుర్గాప్రసాద్, అనురాధ పాల్గొన్నారు.

రోకలి బండతో దాడి

మధిర(చింతకాని): మండలంలోని నాగులవంచకు చెందిన చాట్ల రవిపై అదే గ్రామానికి చెందిన కొమ్ము అంబేద్కర్ రోకలి బండతో దాడి చేసి గాయపరిచాడు. గ్రామంలో రవి కిరాణం షాపు నిర్వహిస్తుండగా అంబేద్కర్ అప్పుగా సామగ్రి తీసుకున్నాడు. ఈ నగదు అడగడంతో రవి తలపై రోకలిబండతో తలపై కొట్టగా గాయాలయ్యాయి. ఘటనపై బాధితుడి ఫిర్యాదుతో అంబేద్కర్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్ల మండలం శాంతినగర్‌కు చెందిన షేక్ నజీర్, తీగలబంజరకు చెందిన వాంకుడోత్ కృష్ణ, పెద్ద రాంపురానికి మానికి చెందిన నరేందర్ పాత సామగ్రిని లారీలో లోడ్ చేసే పని చేస్తారు. వీరు గురువారం ఒకే వాహనంపై ఖమ్మం వైపు వెళ్తుండగా తనికెళ్ల సెంటర్‌లో లారీ ఢీకొట్టగా గాయపడ్డారు. అయితే, లారీ తమను ఢీకొట్టిందని బాధితులు చెబుతుండగా, ఆ సమయంలో అక్కడ బస్సు ఆగి ఉందని ప్రమాదం ఎలా జరిగిందో తెలియదని స్థానికులు చెప్పడం గమనార్హం. ఈమేరకు క్షతగాత్రులను 108లో ఖమ్మం తరలించినట్లు ఎస్ఐ సూరజ్ తెలిపారు.

దాడి ఘటనపై కేసు

మధిర(చింతకాని): చింతకాని మండలం నేరడకు చెందిన ఉప్పల్ మియాపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. పొలం వద్ద ఎన్నెస్పీ కాల్వ విషయమై కేతిబోయిన సాంబశివరావుతో గొడవ పడిన ఉప్పల్‌మియా కర్రతో కొట్టడంతో గాయాలయ్యాయి. ఘటనపై సాంబశివరావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఒకే ఈత.. రెండు దూడలు

వేంసూరు: ఒకే ఈతలో.. రెండు దూడలు పుట్టిన అరుదైన ఘటన మండల పరిధిలోని రామన్నపాలెంలో జరిగింది. వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన పుచ్చాకాయల శంకర్ రెడ్డి అనే రైతుకు చెందిన ఆవుకు ఒకే ఈతలో ఆడ, మగ దూడలు పుట్టాయి. ఈ దూడలు ఆరోగ్యంగా ఉన్నాయిని రైతు మిత్ర కృష్ణ పరిశీలించి తెలిపారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు

బోనకల్: ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ చేసి 9నెలలు గడుస్తున్నా పెన్షన్ బెనిపిట్స్ మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీ, పెండింగ్ డీఏలపై ప్రభుత్వ హామీ నిలబెట్టుకోవాలన్నారు. ఎల్లవేళలా నూతన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్ బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సీహెచ్ రవికుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో మధిర ఫస్ట్



మధిర: ప్రథమ స్థానంలో నిలిచిన మధిర టీవీఎం పాఠశాల విద్యార్థులు

మధిర: ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నయాబజార్‌లో గురువారం జరిగిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీల్లో మధిర టీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం సాధించారు. డిసెంబర్ 14,15,16 తేదీల్లో ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ శ్రీం, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో చక్కని ప్రతిభ చూపిన చిన్నారులు సీహెచ్ సాయి గౌతమ్, షేక్ రిహాన్, షేక్ మహమూద్ లను అభినందించారు. ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటి ప్రథమ స్థానం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారేపల్లి హైస్కూల్ విద్యార్థులు..



విద్యార్థులకు మెమెంటో అందజేస్తున్న దృశ్యం

కారేపల్లి: ఖమ్మంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో కారేపల్లి హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులు మాలోత్ చక్రధర్, కల్లేపల్లి లాస్య, ప్రవళిక లకు మెమెంటోను అందించారు. అదే విధంగా బాజుమల్లాయిగూడెం హైస్కూల్ విద్యార్థులు తెలుగుమీడియం విభాగంలో నాల్గోవస్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి జయరాజు, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి అభినందించారు.

అడసర్లపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థి ప్రతిభ..

వేంసూరు: జిల్లాస్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో మండల పరిధిలోని అడసర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మీ, ప్రశాంత్ ప్రథమ స్థానం సాధించారు. వారిని పాఠశాల హెచ్‌ఎం ,ఉపాధ్యాయులు అభినంభించారు.

ఘనంగా రెడ్డి కులస్తుల వనమహోత్సవం



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని మామిడితోటలో గురువారం మండలకేంద్రానికి చెందిన రెడ్డి కులస్తులు నిర్వహించిన వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో మహిళలు వనదేవతలకు పూజలు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకుని సామూహికంగా వన భోజనాలు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సత్యనారయణరెడ్డి, అంకిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

మండలంలోని మామిడితోటలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధన కార్యక్రమానికి బీజేపీ జిల్లా కమిటీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొని, కార్యకర్తలు, నాయకులతో కలిసి వన పూజలు, సామూహి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నాయకులు సాంబశివరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పురుషోత్తం, ఏడుకొండలు తదితరులున్నారు.

ఆర్యవైశ్యులు..



ఏన్కూరులో..

ఏన్కూరు: కార్తీకమాసం సందర్భంగా మండలంలోని ఆర్యవైశ్యులు అమరనేని గోపయ్య మామిడి తోటలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆటపాట కార్యక్రమం, సామూహిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చందర్‌రావు, సూరి, విశ్వేశ్వరరావు, రాధ, రామలింగం, కృష్ణారావు, నగేష్, బాబు, నాగేశ్వరరావు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ కళాజాత

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం, గొల్లపూడి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవ కళాజాత నిర్వహించారు. మహాలక్ష్మీ పథకం, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహాలక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, గురుకుల విద్యార్థులకు మెస్ ఛార్జీల పెంపు మీద కాల్వకట్ల జాన్ సాంస్కృతిక సారధి బృందం కళాజాతతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్‌రావు, పరకాల అజయ్, మాచర్ల కృష్ణ, బంక భద్రయ్య, పిడియాల లక్ష్మయ్య, కోంద్రు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ముదిగొండ: విజయోత్సావాల సందర్భంగా ముదిగొండలోని జెడ్పీఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మండలస్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో కమలాపురంలోని సాయిమెరిట్ స్కూల్ విద్యార్థిని కె.దివ్య ప్రథమ బహుమతి గెవుపొందగా, ద్వితీయ బహుమతి జెడ్పీ పాఠశాల విద్యార్థిని తేజశ్రీ గెలుపొందింది. ఈ విద్యార్థినులను ఎంఈఓ డి.రమణయ్య, సాయిమెరిట్ స్కూల్ కరస్పాండెంట్ కందుల శంకరయ్య, పాఠశాల హెచ్‌ఎం శాంతి బహుమతులను అందించారు. కార్యక్రమంలో సీఆర్పీ వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ దంపతుల కుమార్తె స్వాతి రామకృష్ణ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, లయన్స్‌క్లబ్ బాధ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, పెనుగొండ ఉపేంద్రరావు, అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు, బానోత్ లక్ష్మీబాయి, మిట్టపల్లి శివ, నాగభూషణం పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

చింతకాని: మండలంలోని పాతర్లపాడు గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, అధిక సంఖ్యలో సభ్యత్వాలను చేర్పించాలని తెలిపారు. టీడీపీ సభ్యత్వం పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే అతని కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాలరావు, శ్రీనివాసరావు, రామారావు, సత్యనారాయణ, సతీష్, రవి, శేషయ్య, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

మధిర(చింతకాని): మండలంలోని నాగులవంచ గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు అంబటి వీరయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు.

ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు కూరపాటి కిషోర్, మడుపల్లి భాస్కర్, గోవిందరావు, గోపి, నాగార్జున్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, అబ్దుల్ మజీద్, పాల్గొన్నారు.

నివాళి..

కల్లూరురూరల్: మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు హనుమంతు వెంకటనర్సయ్య చిత్రపటానికి రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్, నాయకులు జనార్ధన్, అంజయ్య, కిరణ్, శ్రీను, వెంకటేశ్వరవవు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి



సత్తుపల్లి: జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి/బోనకల్/కొణిజర్ల: గొప్ప సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే మట్టా రాగమయి, సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సత్తుపల్లి, కొణిజర్లలో పూలే విగ్రహాలకు, బోనకల్ సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యల కోసం పోరాడిన మెట్టమెదటి సంఘ సంస్కర్త పూలే అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్నకేశవరావు, కమల్‌పాషా, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాబు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు లాల్‌మియా, వెంకటేశ్వర్లు, పాషా, కృష్ణ, రమేష్, సీపీఎం నాయకులు శ్రీనివాసరావు, పంతు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి



ఎర్రుపాలెం: నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉద్యోగులు

ముదిగొండ/ఎర్రుపాలెం: కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్, యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు అనుమోలు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ముదిగొండ మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం, ఎర్రుపాలెంలోని కేజీబీవీ పాఠశాలల ఎదుట ఉపాధ్యాయ, ఉద్యోగులతో కలిసి గురువారం నిరసన ప్రదర్శన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగాలకు తగిన వేతనం మంజూరు చేయాలని కోరారు. మండల కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కేజీబీవీ ఉద్యోగులు కృష్ణవేణి, రేణుక, పద్మ, కవిత, జయంతి, రమాదేవి, ఉమా, అరుణ, జ్యోతి, యశోద, మరియమ్మ, ముదిగొండలో.. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంబాబు, జహీర్, ఉపాధ్యక్షుడు కిషన్, సభ్యులు కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

కొణిజర్ల: రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తుమ్మలపల్లిలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, ఏఈఓ కుమారరాజా, సెంటర్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.